మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

# నేడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

## -హాజరుకానున్న మంత్రి దామోదర్ రాజనర్సింహా

**జహీరాబాద్, మార్చి 31, (ప్రభాతవార్త):** ఏప్రిల్ 1వ తారీఖున రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసినట్లు, కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. సాయంత్రం 6 గంటలకు జరిగే ఇఫ్తార్ విందులో పాల్గొనేందు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఆయా నియోజకవర్గాల శాసన సభ్యుల, కాంగ్రెస్ నాయకులు పాల్గొననున్నట్లు తెలిపారు. ఇఫ్తార్ విందులో కాంగ్రెస్ పాఈర్ట నాయకులు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని, అందుకు తగు సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు కాంగ్రెస్ నాయకులు వివరించారు.

# పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి

## -రూ.23,860 నగదు, 10 మొబైల్ ఫోన్‌లు స్వాధీనం

**గజ్వేల్, మార్చి 31 (ప్రభాతవార్త):** పేకాట స్థావరంపై సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ అధికారులు, గజ్వేల్ పోలీసులు గజ్వేల్ పట్టణంలో ఓ ఇంట్లో పేకాట ఆడుతున్నట్లు సమాచారం తెలుసుకొని వారిపై రైడ్ చేసి పదిమందిని అదుపులోకి తీసుకున్నారు. వారినుండి రూ.23,860 నగదుతో పాటు పది మొబైల్ ఫోన్‌లను, పేకను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కేసు నమోదు చేశారు. అనంతరం టాస్క్‌ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ బహిరంగ ప్రదేశంలో కానీ ఇళ్లలో కానీ పేకాట ఆడితే సమాచారం అందించాలని కోరారు. జూదం పేకాట ఆడిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసినా, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు తెలిస్తే 871266445, 8712667446, 8712667447 నెంబర్లకు సమాచారం అందించాలని, అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు.



సిఎం రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట ఇన్‌చార్జి హరికృష్ణ

## సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి: పూజల హరికృష్ణ

**సిద్దిపేట రూరల్, మార్చి 31, ప్రభాతవార్త :** మెదక్ ఉమ్మడి జిల్లాలోని పార్లమెంటు స్థానాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషిచేయాలని సిఎం రేవంత్‌రెడ్డి సూచించినట్లు సిద్దిపేట నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ తెలిపారు. ఆదివారం హైదారాబాద్‌లో సిఎం రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పూజల హరికృష్ణ సన్మానించారు. సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని సిఎంను కోరగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. మెదక్ ఉమ్మడి జిల్లాలోని రెండు పార్లమెంటు స్థానాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తారని సిఎంకు వివరించినట్లు తెలిపారు. సిద్దిపేటలో గతంలో ఎన్నుడూ లేనివిధంగా క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేసిన నియోజకవర్గంలో ఏవైనా సమస్యలు ఉంటే కార్యర్తలు, ప్రజలు,నాయకులు వచ్చి వివరించడానికి ఏర్పాట్లు చేసినట్లు సిఎం రేవంత్‌రెడ్డికి తెలిపినట్లు తెలిపారు.

## బయటపడుతున్న హరీష్‌రావు అవినీతి భాగోతాలు టిపిసిసి సభ్యుడు దరిపల్లి చంద్రం

**సిద్దిపేట రూరల్, మార్చి 31, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేసే మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అవినీతి బాగోతలు బయటపడుతున్నాయని టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో అయన అదివారం విలేకరులతో మాట్లాడారు. ప్రజల మనిషి..పేదల మనిషిని అని చెప్పుకునే హరీష్‌రావు రైతుల భూములు లాక్కొని తెరచాటున ఫామ్ హౌస్‌లు కట్టుకోవడం సిగ్గుచేటన్నారు. రంగనాయసాగర్ పేరిట చిన్నకోడూరు మండలంలో భూ అక్రమాలకు పాల్పడి రైతులను నిండా ముంచి దర్జాగా ఫామ్ హౌస్‌ను నిర్మించుకోవడం ఏమిటని ప్రశ్నించారు. రామంచ గ్రామంలో రైతుల భూములను లాక్కున్న హరీష్‌రావుకు జైలుశిక్ష తప్పదన్నారు. 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజల ఏ కష్టం వచ్చిన చెప్పుకోవడానికి దిక్కు లేకుండా చేసిన ఘనత హరీష్‌రావు, కెటిఆర్‌లకే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచే పార్టీ అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన సాగుతుందన్నారు.సిఎం రేవంత్‌రెడ్డి బిసి కులానికి చెందిన నీలం మధుకు మెదక్ పార్లమెంటు టికెట్ కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.త్వరలో జరిగే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 14 స్థానాలను గెలుచుకుంటుందన్నారు.

## జిన్నారం బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్

### తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరిన వైస్ ఎంపిపి గంగు రమేష్

**పటాన్‌చెరు, మార్చి 31,ప్రభాతవార్త:** జిన్నారం మండలం బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. ఇటీవలే అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరిన వైస్ ఎంపిపి గంగు రమేష్ నేడు నియోజకవర్గ పార్టీ ఇంచార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వచ్చే నెల రెండవ తేదిన కాంగ్రెస్ పార్టీ ఎంపీపీ రవీందర్‌గౌడ్‌పై బీఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీలు పెట్టిన అవిశ్వాస తీర్మానం జరుగనుంది. ఈ నేపథ్యంలో వైస్ ఎంపీపీ గంగ రమేష్ బిఆర్ఎస్ పార్టీని వీడి తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరడం... ఆ పార్టీకి కలిసి వచ్చే అంశంగా చెప్పుకోవచ్చు, ప్రస్తుతం ఈ విషయం మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. కాగా ఈయనతో పాటు ఊట్ల గ్రామ మాజీ సర్పంచి శివరాజ్ కూడ కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## నెల రోజులు పోలీస్ యాక్టు అమలు

### సంగారెడ్డి జిల్లా ఎస్పి రూపేష్ చెన్నూరి

**సంగారెడ్డి టౌన్, మార్చి 31, ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా ఏప్రిల్ 1 నుంచి 30వ తేదీ వరకు 30, 30(ఏ) పోలీసు యాక్టు అమలులో ఉంటుందని జిల్లా ఎస్పి సిహెచ్ రూపేష్ చెన్నూరి తెలిపారు. శాంతి భద్రతలను దృష్టిలో పెట్టుకుని అమలు చేస్తున్న పోలీసు యాక్టు-1861 అమలులో ఉంటుందని, పోలీసు అధికారులు ముందస్తు అనుమతి లేకుండా జిల్లా వ్యాప్తంగా ప్రజలు, ప్రజాప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలను, బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహించరాదన్నారు. ప్రజా ధనానికి నష్టం కల్గించే వారిపై, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజాప్రతినిధులు, ప్రజలు, ఆయా సంఘాల నాయకులు జిల్లా శాంతి భద్రతగా ఉండేందుకు తమ వంతు పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పి రూపేష్ చెన్నూరి సూచించారు.

## భక్తులతో కిటకిటలాడిని ఏడుపాయల

### -ఆలయంలో భక్తుల ప్రత్యేక పూజలు



వనదుర్గమ్మ దర్శనానికి బారులుతీరిన భక్తులు(ఇన్‌సెట్‌లో పూజలు అందుకుంటున్న ఏడుపాలయ వనదుర్గా భవాని మాత)

**పాపన్నపేట, మార్చి 31, ప్రభాతవార్త:** పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. సదూర ప్రాంతాల నుంచి భక్తులు తమ పిల్లాపాపలతో చేరుకుని తమ మొక్కుబడిలో భాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీరా పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి బోనాలు సమర్పించి ఒడిబియ్యం నింపారు. ఆలయంలో అర్చకులు శంకర శర్మ, పార్థివ శర్మ, మురళీధర్ రాజశేఖర్‌లు వేద మంత్రాలు వల్లిస్తుండగా భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అమ్మవారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఆలయ కమిటి చైర్మన్ సాతెల్లి బాలగౌడ్, ఆలయ ఇఒ మోహన్‌రెడ్డి, ఆలయ సిబ్బంది రవివీర్‌కుమార్, సూర్య శ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, తోట నరసింహులు, వరుణాచారి, భత్తిని రాజు తదితరులు తగు సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

# జహీరాబాద్‌లో కాంగ్రెస్ జండా ఎగరేద్దాం

## నేతలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తగు సూచనలు

**జహీరాబాద్, మార్చి 31, ప్రభాతవార్త:** జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంపై పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ జండాను ఎగిరేలా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సి పద్ధతులపై ముఖ్య నేతలకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తగు సూచనలు, సలహాలు అందచేశారు.ఆదివారం సిఎం రేవంత్‌రెడ్డి అధికార నివాసంలో పార్లమెంట్ నియోజకవర్గ ముఖ్య నేతలతో సిఎం రివ్యూ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి, మాజీమంత్రి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్, ఎంపి అభ్యర్థి సురేష్‌కుమార్ శెట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, బాన్సువాడ కాంగ్రెస్ ఇంచార్జి ఏనుగు రవీందర్‌రెడ్డి, సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తూర్పు నిర్మలజగ్గారెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహా దారులు షబ్బీర్ అలీలు పాల్గొనగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజయానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు.



జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ నేతలకు సూచనలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

# కూడవెల్లి వాగులోకి సాగునీటి విడుదలకు మంత్రుల ఆదేశం

## దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

**దుబ్బాక/తొగుట, మార్చి 31, ప్రభాతవార్త :** తొగుట, మిరుదొడ్డి, దుబ్బాక మండలాల పరిధిలో రైతుల పంటలు ఎండిపోకుండా కూడవెల్లి వాగులోకి సాగునీరు విడుదల చేయాలని మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌గౌడ్‌లకు ఆదివారం విజ్ఞప్తి చేయగా మంత్రులు సానుకూలంగా స్పందించి వెంటనే అధికారులకు అదేశాలు జారీ చేశారని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. రైతులు సాగు చేసిన వరి పంటలు చేతికి అందేసమయం వచ్చిందని ఎండిపోకుండా సాగునీరు అందించాలని కోరగా మల్లన్న సాగర్ జలాశయం నుంచి కూడవెల్లి వాగులోకి సాగునీరు విడుదల చేయాలని సంబంధితశాఖ అధికారులను ఆదేశించారని తెలిపారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే స్పందించిన మంత్రులకు అయన కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో రైతులకు సాగునీటికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా కృషి చేయడం జరుగుతుందన్నారు. సిఎం రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రుల సహకారంతో దుబ్బాక నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ చెరుకు విజయ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

**ప్రత్యేక పూజలు చేసిన శ్రీనివాస్‌రెడ్డి**

తొగుటలోని శ్రీసీతారామాంజనేయ స్వామి దేవాలయం పంచదశ 15వ వార్షికోత్సంలో భాగంగా ఆదివారం దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అఖిల భారత హనుమాన్ దీక్ష పీఠాధిపతులు శ్రీ దుర్గా ప్రసాద్ స్వామీజీ ఆశీర్వచనలు తీసుకున్నారు.



సాగునీరు విడుదల చేయాలని మంత్రి పొన్నంకు విన్నవిస్తున్న చెరుకు శ్రీనివాస్‌రెడ్డి



ఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ రఘుపతి

# గుప్త నిధుల కోసం తవ్వకాలు

**రాయపోల్ మార్చి31 ప్రభాతవార్త :** గుప్త నిధుల కోసం పెద్దగుట్ట అటవీ ప్రాంతం సమీపంలో తవ్వకాలు జరుపుతున్న ఆరుగురిని రాయపోల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.రాయపోల్ ఎస్ఐ రఘుపతి తెలిపిన వివరాల ప్రకారం రాయపోల్ మండలం రాంసాగర్ గ్రామ శివారు పెద్దగుట్ట అటవీ ప్రాంతంలో గుప్త నిధుల కోసం తవ్వకాలు జరుపుతున్న రాంసాగర్ గ్రామానికి చెందిన ఎరుకలి కిష్టయ్య,ఎరుకలి రాంచంద్రం, గజ్వేల్ మండలం ధర్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన సుంచు పోచయ్య, వస్కుల మహంకాళి, స్వామి, గజ్వేల్‌కు చెందిన నరేందర్‌లను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నరేందర్ అనే వ్యక్తి గజ్వేల్ బట్టల వ్యాపారం చేస్తున్నారు. అదే క్రమంలో అతనికి పోచయ్య, కిష్టయ్యలతో పరిచయం ఏర్పడింది.కిష్టయ్యకు అడవిలో వేటకు వెళ్లే అలవాటు ఉంది. తాను వేటకు వెళ్లినప్పుడు పెద్దగుట్ట సమీపంలో ఒక చోట రాళ్లు క్రమ పద్దతిలో పేర్చి ఉండటం గమనించి ఇక్కడ తవ్వితే ఏదైనా దొరికే అవకాశం ఉందని భావించి అదే విషయం పోచయ్య, నరేందర్ లకి చెప్పగా వారు ముగ్గురు రాంచంద్రం, స్వామి, మహంకాళి లకు చెప్పి తమతో కలుపుకొని ఆ రాళ్లు ఉన్న ప్రదేశానికి వెళ్లి గత కొద్ది రోజులుగా తవ్వకాలు జరుపుతుండగా గమనించిన గ్రామస్తులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వెంటనే అక్కడికి చెరుకొని గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపిన వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు రాయపోల్ ఎస్ఐ రఘుపతి తెలిపారు.



ఉగాది నంది పురస్కార్అవార్డును అందుకుంటున్న దండెపుశెట్టి వినోద్‌కుమార్

## వినోద్‌కుమార్‌కు ఉగాది నంది పురస్కార్ అవార్డు

**నర్సాపూర్, మార్చి 31, ప్రభాతవార్త:** నర్సాపూర్ పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త దండెపు శెట్టి వినోద్‌కుమార్ కు జాతీయ ఉగాది పురస్కార్ అవార్డు అబించింది. పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న దండెపు శెట్టి వినోద్‌కుమార్ నేడు లంబోధర కల్చరర్ అకాడమీ ద్వార ఆదివారం వేములవాడలో జరిగిన కార్యక్రమంలో అవార్డు ను ఆ సంస్థ చైర్మన్ డాక్టర్ కళా అశోక్ నక్క అందజేశారు.ఈ సందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ తాను చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ అవార్డు అందజేసినందులకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.రాబోవు రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని వినోద్‌కుమార్ వెల్లడించారు.

## ఘనంగా గంగకు వెళ్లే కార్యక్రమం

**నర్సాపూర్, మార్చి 31, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తుజాల్‌పూర్ గ్రామంలో శ్రీ మల్లన్న జాతర మహోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ మల్లన్న జాతర మహోత్సవాల్లో బాగంగా ఆదివారం ఒగ్గు పూజారులతో మొదటి రోజు గంగకు వెళ్ళె కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గంగకు వెళ్ళుట కార్యక్రమంలో డప్పుచప్పుళ్ళతో, డోలు వాయిద్యాలతో భారీ ఊరేగింపుగా వెళ్ళి గంగమాతాకు ప్రత్యేక పూజలు చేశారు. కాగా నేటి నుండి శ్రీ మల్లన్న జాతర మహోత్సవాలను జరుగుతాయని నిర్వాహకులు గొట్టిముక్ల వెంటేశ్ తెలిపారు. కార్యక్రమంలో ఒగ్గు పూజారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# జహీరాబాద్‌లో గంజాయి తరలిస్తున్న నలుగురి అరెస్ట్

## 70 కిలోల ఎండు గంజాయి, హోండా సిటీ కారు, రెండు బైక్‌లు స్వాధీనం

**జహీరాబాద్, మార్చి 31 ప్రభాతవార్త:** అక్రమంగా తరలిస్తున్న ఎండు గంజాయిని ఆదివారం జహీరాబాద్ పట్టణంలో ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. ఇందుకు సంబంధించి జహీరాబాద్ ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్‌రెడ్డి కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. విశ్వసనీయ సమాచారం మేరకు ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ బృంధం పట్టణంలోని శివాలయం వైజంక్షన్ వద్ద హోండా సిటీ కారులో తరలిస్తున్న 70 కిలోల ఎండు గంజాయిని పట్టుకుని జహీరాబాద్ మండలం మల్చెల్మా గ్రామానికి చెందిన ఎండి మహమ్మద్ మోయిస్, జహీరాబాద్ పట్టణం నసీబ్ కాలనీకి చెందిన ఎండి కాజా, పుల్కల్ మండలం మిన్పూర్ గ్రామానికి చెందిన జార్జ శ్రీనివాస్, జహీరాబాద్ పట్టణం శాంతినగర్‌కు చెందిన ఎండి ఇస్మాయిల్‌లను అదుపులోకి తీసుకున్నామన్నారు. జహీరాబాద్ రామ్‌నగర్‌కు చెందిన నవాజుద్దీన్ మహమ్మద్ ఖ్రముద్దీన్ జహీరాబాద్, నారాయణఖేడ్ ప్రాంతాల నుంచి గంజాయిని సేకరించి ఒరిస్సా సరిహద్దు, దూల్‌పేట్ నాన్నకు రామ్‌గూడ, బీదర్ ప్రాంతాలకు సరఫరా చేస్తూ గంజాయి స్మగ్లర్‌కు అమ్ముతున్నారని పేర్కొన్నారు.

నలుగురు వ్యక్తులను, 70 కిలోల ఎండు గంజాయిని, హోండా సిటీ కారు, రెండు బైక్‌లను స్వాధీనం చేసుకుని నలుగురిని రిమాండ్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు.




గంజాయిని తరలిస్తు పోలీసులకు పట్టుబడిన నిందితులు, ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి దృశ్యం



గవ్వలపల్లిలో వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

# భగీరథ నీరు వృథా

**చిన్నశంకరంపేట, మార్చి 31, ప్రభాతవార్త:** మండల పరిధి గవ్వలపల్లిలో మీషన్ భగీరథ నీరు వృధా పోతుంది. మిషన్ భగీరథ ట్యాంకు నిండిన వెంటనే సిబ్బంది చిన్నశంకరంపేట వైపున ఉన్న వాల్ తిప్పితే పట్టణంలోని నీరు నిండుతాయి. సిబ్బంది సరైన సమయంలో వాల్‌ను తిప్పకపోవడంతో నీరు ఒవర్ ఫ్లో అయి అక్కడే వృధాగా పోతున్నాయి. రెండు, మూడు రోజులుగా నిరు తక్కువగా వస్తున్నాయని పట్టణ ప్రజలు తెలిపారు. ఈ విషయమై 'వార్త' ఆర్‌డబ్ల్యూఎస్ఏఈ సాయి నిఖిలాను వివరణ కొరగా మిషన్ భగీరథ నీరు కొన్ని రోజుల నుండి ఎస్ కొండాపూర్ గ్రామానికి మిషన్ భగీరథ గ్రిడ్ వారు ట్రయల్స్ వేస్తున్నారని అందువల్లే ఈ సమస్య ఏర్పడిందని, ఇది ఇంకో రెండు రోజుల వరకు ఇలాగే ఉంటుందని ఆమె తెలిపారు.

## నాలుగేళ్ల నుంచి బకాయిలు రాక ఇబ్బందులుపడుతున్న విశ్రాంత ఉద్యోగులు

### ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మోహన్‌రెడ్డి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**



మాట్లాడుతున్న మోహన్‌రెడ్డి

గత నాలుగేళ్ల నుంచి అనేక రకాల బకాయిలు రాక విశ్రాంత ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే అన్ని రకాల బకాయిలను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండం మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా కార్యాలయంలో అదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడారు. రోజు రోజుకూ పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలు విశ్రాంత ఉద్యోగుల నిత్య జీవితంలో అనేక రకాల సమస్యలను సృష్టిస్తున్నాయన్నారు. బకాయి పడ్డ నాలుగు విడతల కరువుభత్య బకాయిలను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విశ్రాంత ఉద్యోగులకు అన్ని రకాల వ్యాధులకు నాణ్యమైన ఉచిత వైద్యం అందించడానికి అవసరమైన చరయలు తీసుకోవాలని కోరారు. పెన్షనర్ల హెల్త్ ట్రస్టు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అశాస్త్రీయంగా చేస్తున్న కమ్యుటేషన్ వాల్యూ అఫ్ పెన్షన్ రికవరీని 12 యేండ్లకు పరిమితం చేయాలన్నారు. జనవరి 2010 ముందు పదవీ విరమణ పొందిన వారికి జరిగిన న్యాయం తర్వాత ఉద్యోగ విరమణ పొందిన అందరికీ వర్తింప చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అన్ని రకాల బకాయిలను నగదు రూపంలో చెల్లించే ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వాని కోరారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు అమ్మన చంద్రారెడ్డి, అర్.రాజిరెడ్డి, బాలయ్య, ఏ.భూంరెడ్డి, రామస్వామి పాల్గొన్నారు.

## యజ్ఞంలా సాగుతున్న గోటి తలంబ్రాల దీక్ష

**వర్గల్, మార్చి 31 (ప్రభాతవార్త):** శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో, ప్రతి వాడలో ఓ యజ్ఞంలా సాగుతున్న భద్రాచల గోటి తలంబ్రాల కార్యక్రమం ఆదివారం వర్గల్‌మండలం చాంద్ ఖాన్‌మక్త గ్రామంలో అద్భుతంగా నిర్వహించారు. గ్రామంలో వంద మందికి పైగా భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని రెండు గంటలపాటు రామ నామాన్ని స్మరిస్తూ గోటితో వడ్లను ఒలిచి తలంబ్రాలుగా మార్చారు. ఈ సందర్భంగా గ్రామ ప్రముఖులు మాట్లాడుతూ మా గ్రామానికి భద్రాచల తలంబ్రాలు రావడం ఆనందంగా ఉందన్నారు. మేము గోటితో ఒలిచిన తలంబ్రాలను భద్రాచల సీతారాముల కల్యాణానికి ఉపయోగించడం మా అదృష్టం అన్నారు.తమకు ఇలాంటి అవకాశం కల్పించిన రామకోటి రామరాజు సేవలు అభినందనీయమన్నారు. అనంతరం రామకోటి రామరాజును శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సజ్జనిత భిక్షపతిరెడ్డి, మాజీ సర్పంచ్ నీలకంటయ్య, కో-ఆపరేటివ్ డైరెక్టర్ పద్మారెడ్డి, నారమైన బాబు, కృష్ణ, సత్తయ్య, అశోక్, డీలర్ లావణ్య, మాజీ వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.



శాలిపేట, చెన్నాయిపల్లి రైతులతో మాట్లాడుతున్న అధికారులు

## నీరు వదిలే సమస్యే లేదు..శాలిపేట గ్రామ రైతుల స్పష్టీకరణ

### ఫలించని అధికారుల మంత్రాంగం

### ఆందోళనలో చెన్నాయిపల్లి రైతాంగం

**చిన్నశంకరంపేట, మార్చి 31,ప్రభాతవార్త:** శాలిపేట నల్లచెరువు నుండి చెన్నాయిపల్లి రైతులకు ఎట్టిపరిస్థితుల్లో నీటిని వదిలే సమస్యే లేదని మండల పరిధి శాలిపేట రైతులు మరోసారి స్పష్టం చేశారు. గత రెండు రోజులుగా శాలిపేట-చెన్నాయిపల్లి రైతుల మధ్య చెరువు నిటిని వదిలే విషయంలో గొడవలు జరుగుతున్న విషయం తెలిసిందే. దీంతో ఆదివారం నాడు నీటిపారుదల శాఖ అధికారులు, ఈఈ శ్రీనివాస్, తహసీల్దార్ మన్నన్, రామాయంపేట సిఐ వెంకట్, ఎస్ఐ నారాయణగౌడ్, వ్యవసాయాధికారి లక్ష్మీ ప్రవిణ్‌లు మండల తహసీల్దార్ కార్యాలయంలో ఇరు గ్రామాల రైతులతో చర్చించి సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేశారు. కాని శాలిపేట రైతులు మాట్లాడుతూ చెన్నాయిపల్లి గ్రామానికి నీరు వదిలితే చివరి దశలో ఉన్న తమ వరి పంట పోలాలకు నీరు సరిపోదని వారు తెలిపారు. అధికారులు ఎంత నచ్చచెప్పాలని చూసిన వారు మాత్రం చెరువు నీటిని ఇవ్వడానికి అంగీకరించలేదు. మరోసారి ఇరు గ్రామాల రైతులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని అధికారులు తెలిపారు.

# ముగిసిన తునికి శ్రీనల్లపోచమ్మ జాతర ఉత్సవాలు

-భక్తులతో కిటకిటలాడిన ఆలయం
-అమ్మవారికి ఒడి బియ్యం, కుంకుమార్చనలు
-అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే

**కౌడిపల్లి, మార్చి 31, ప్రభాతవార్త:** ఆదివారం సాయంత్రం పాచిబండ్ల ప్రదర్శనతో తునికి శ్రీనల్ల పోచమ్మ జాతర ఉత్సవాలు ఘనంగా ముగిసాయి. జాతర ఉత్సవాల్లో భాగంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి, ఎమ్మెల్సీ , మెదక బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి పి.వెంకటరాంరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా వీరికి ఈఓ మోహన్‌రెడ్డి, చైర్మన్ తాళ్ల శ్రీనివాస్‌రెడ్డి సాదరంగా స్వాగతం పలికి అర్చకుల చేత ప్రత్యేక పూజలు చేయించిన పిదప శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. శ్రీ నల్లపోచమ్మ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని వేరువేరుగా వారు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. భక్తులు అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించి, కుంకుమార్చనలు చేసిన తర్వాత జంతు బలి ఇచ్చి వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. కాగా ఉత్సవాలను ఘనంగా నిర్వహించడంలో ఆలయ సిబ్బంది తగు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసి సాజీదా బేగంపాషా, ఆలయ కమిటీ మాజీ చైర్మన్లు చల్లా మల్లేశం, బండ సాయాగౌడ్, ఆలయ ఉత్సవ పాలక వర్గ సభ్యులు తాళ్ల శ్రీకాంత్ రెడ్డి, వడ్ల ప్రభాకర్‌చారీ, తాళ్ల నారాయణరెడ్డి, అంబూరి సునీత, రమావత్ మహేందర్, తలారి భిక్షపతి, చల్ల పర్వతాలుయాదవ్, కలాలి లక్ష్మీనారాయణగౌడ్, హన్మోల్ల రాములు, మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్, శేఖర్, ఆలయ సిబ్బంది వెంకట్ రెడ్డి, ఏడుపాయల వనదుర్గ సీనియర్ అసిస్టెంట్ సూర్య శ్రీనివాస్‌గౌడ్, మల్లికార్జున్‌రెడ్డి, శ్యామ్, రమేష్‌గౌడ్, పూజార్లు, పోలీసులు, గ్రామ పెద్దలు


జాతరలో పాచి బండ్ల ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తుల దృశ్యం


ప్రార్థనల్లో పాల్గొన్న భక్తులు

## కరుణామయుడి త్యాగం ప్రపంచ శాంతికి చిహ్నం

**గుమ్మడిదల, మార్చి 31 ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లోని చర్చిలలో ఈస్టర్ సందర్భంగా జరిగిన ప్రార్థనల్లో ఏసు ప్రభువు శాంతి బోధనలను ఫాస్టర్ దినకర్ ప్రజలకు తెలియజేశారు. ఏసు ప్రభువు మానవాళి కోసం మరణించి మూడవ రోజు తిరిగి లేచినందున ఈస్టర్ అనే పండుగను ప్రపంచంలో ఉన్న క్రైస్తవులు జరుపుకోవడం జరుగుతుంది. చర్చి పాస్టర్ క్రైస్తవ సోదరులకు బైబిల్‌లోని బోధనలను, ఆయన పరలోకం నుండి వచ్చి మానవాళి రక్షణ కోసం తిరిగి లేచిన విధాన్ని ఆయన సాంస్కృతిక, నాటకాల ద్వారా ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో చిన్నారుల చేత సాంస్కృతిక కార్యక్రమాలను చూపరులను ఆకట్టుకున్నాయి. క్రైస్తవులు కుటుంబ సమేతంగా పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు.

## కాంగ్రెస్‌లో చేరిన బీఎస్పీ నాయకులు


కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న బీఎస్పీ మండల నాయకులు

**గుమ్మడిదల, మార్చి 31 ప్రభాతవార్త:** బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు నీరుడి రమేష్, ప్రధాన కార్యదర్శి నీరుడి శివకుమార్ పదవులకు ఆదివారం రాజీనామా చేసి మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న తెలంగాణ అభివృద్ధి కార్యక్రమాలకు అకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి రావడం జరిగిందన్నారు. నీలం మధు మెదక్ ఎంపీగా గెలుపు నిమిత్తం కలిసి పనిచేస్తామని ఈ సదర్భంగా వారు తెలిపారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు కె.నర్సింహారెడ్డి, శశికళ, యాదవరెడ్డి, తుడుం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన బిఆర్ఎస్ నాయకులు


బిజెపిలో చేరుతున్న బిఆర్ఎస్ నాయకులు

**ఝరాసంగం, మార్చి 31, ప్రభాతవార్త:** మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులు బిజెపి ఎంపి అభ్యర్థి బిబి పాటిల్ సమక్షంలో ఆదివారం చేరారు.వారికి ఎంపి బిబిపాటిల్ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఉమాకాంత్ పాటిల్, ఎంపిటిసి సభ్యులు, నాయకులు విజయేందర్‌రెడ్డి, నాయకులు జగదీష్ పాటిల్, సంతోష్ పాటిల్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లాను అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తా

### బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి వెంకట్రాంరెడ్డి


మాట్లాడుతున్న వెంకటరాంరెడ్డి

**కౌడిపల్లి, మార్చి 31, ప్రభాతవార్త:** మెదక్ ఎంపిగా భారీ మెజార్టీతో గెలిపించినట్లయితే ఎంపి పరిధిలోగల ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో 7 ఫంక్షన్ హాల్స్‌ను నిర్మించి బిఆర్ఎస్ శ్రేణులకు కానుకగా ఇస్తానని పి.వెంకట్రాంరెడ్డి హామి ఇచ్చారు. ఆదివారం ఎమ్మెల్యే సునీతారెడ్డి ఆధ్వర్యంలో రాయిలాపూర్ గ్రామంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నుండి మెదక్ ఎంపిగా నిలబడిన మాజీ కలెక్టర్ పి.వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ నిజాయితీగా ఉమ్మడి జిల్లాలో అదనపు కలెక్టర్, పిడి, కలెక్టర్‌గా విధులు నిర్వహించానన్నారు. అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో మెదక్ జిల్లాను ఉంచడానికి తనను గెలిపించాలని ఆయన విజ్ఞప్తిచేశారు. మెదక్ ఎంపిగా తన గెలుపు ఖాయమని ఇప్పటికే సంకేతాలు వస్తున్నందున రూ.100కోట్లతో పివిఆర్ ట్రస్టును ఏర్పాటుచేసి యువతకు అండగా ఉంటానని ఆయన తెలిపారు.కార్యక్రమంలో వీరితోపాటు ఉమ్మడి మండలాలకు చెందిన బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, ఎంపిటీసిలు, మాజీ సర్పంచులు తదితరలు పాల్గొన్నారు.

## నీలం మధు గెలుపునకు సైనికుల్లా పని చేస్తాం

### కాంగ్రెస్ నేత చంద్రం క్రిష్ణాగౌడ్

**కౌడిపల్లి, మార్చి 31, ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ ఎంపిగా కాంగ్రెస్ నుండి నీలం మధుముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవడానికి బిసి బడుగు బలహీన వర్గాలవారు సైనికుల్లా పనిచేస్తామని ఆ పార్టీ నేత చంద్రం క్రిష్ణాగౌడ్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన మెదక్ ఎంపి అభ్యర్థి నీలం మధుముదిరాజ్ స్వగృహానికి వెళ్లి మాట్లాడినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. గత బిఆర్ఎస్ పాలనలో అమాయక ప్రజల, ప్రభుత్వ భూములను ధరణి పోర్టల్‌ను అడ్డం పెట్టుకొని అందినకాడికి దండుకున్నారని ఆయన అన్నారు. 10 సంవత్సరాలుగా ఎంపిగా ఉన్న కొత్త ప్రభాకర్‌రెడ్డి కేవలం రెండు మూడు నియోజక వర్గాలకు అధిక మొత్తంలో నిధులను మంజూరు చేయించిన, మిగతా నియోజకవర్గాలను పట్టించుకున్న పాపానపోలేదన్నాని విమర్శించారు. కాంగ్రెస్ నుండి మెదక్ ఎంపిగా నీలం మధుముదిరాజ్‌ను గెలిపించుకుంటే వెనుకబడి కులాల అభివృద్ధికి తన సహాయ సహాకారాలు ఎల్లప్పుడు ఉంటాయన ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వరిగొంతం విజయ్‌గౌడ్, కోడిపాక రవీందర్, ఆర్పీ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న చంద్రం క్రిష్ణాగౌడ్


ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

## లింగపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**చేర్యాల (దూల్మిట్ట), మార్చి 31,ప్రభాతవార్త :** మండలంలోని లింగపురం గ్రామంలో ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఏపియం బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వడ్లను దళారులకు అమ్మి మోసపోకుండా ఐకేపి కేంద్రాల్లోనే అమ్ముకోవాలని సూచించారు. ఈ కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాల న్నారు. కార్యక్రమంలో వీవోలక్ష్మి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలు శుభ్రంగా ఉంటే రాష్ట్రం పరిశుభ్రంగా ఉంటుంది

### -ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి విజయభాస్కర్‌రెడ్డి



రోడ్లను శుభ్రం చేసేందుకు చీపుర్లు పట్టిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

**గజ్వేల్ టౌన్, మార్చి 31 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని ధర్మారెడ్డిపల్లి గ్రామంలో గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1 స్పెషల్ క్యాంపులో భాగంగా 4వ రోజు ఆదివారం గ్రామంలో ఉన్న డాక్టర్ బిఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని శుభ్రపర్చడం జరిగింది.అలాగే గ్రామంలోని ప్రతి వీధిని శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి విజయ భాస్కర్‌రెడ్డి వలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ దేశాభివృద్ధికి గ్రామాలే పట్టు కొమ్మలని అన్న గాంధీ మాటలను స్ఫూర్తిగా తీసుకొని గ్రామాల్లో వీధులను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వీధులు శుభ్రంగా ఉన్నప్పుడే గ్రామాలు శుభ్రంగా ఉంటాయని, రాష్ట్రాలు శుభ్రంగా ఉన్నప్పుడే దేశాలు అభివృద్ధి సాధిస్తాయన్నారు. ఇది విద్యార్థి దశ నుండే నేర్చుకోవాలని, అప్పుడే మన కళ నెరవేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమావేశం

**పటాన్‌చెరు, మార్చి 31,ప్రభాతవార్త:** జిన్నారంలో ఘనంగా పూర్వ విద్యార్థుల సమావేశం జరిగింది. 1992-93వ సంవత్సరంలో జిన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు 31 సంవత్సరాల తరువాత సమావేశం నిర్వహించారు. జిన్నారంలోని రైతు వేదికలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులు శర్మ,కిష్టారెడ్డి, అనంతరెడ్డి, వయాజుద్దీన్, నాగభూషణంలను ఘనంగా సన్మానించారు. అనంతరం వారి వారి అనుభవనాలను పంచుకున్నారు. పాత రోజులను గుర్తు చేసుకున్నారు. ఆనంద్, వినోద్, అర్జున్, సంజీవ, శేఖర్,రాంచందర్, శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు


అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్న గ్రామస్తులు

## ఘనంగా పోచమ్మ బోనాల పండుగ

**బెజ్జంకి, మార్చి 31, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వీరాపూర్ గ్రామంలో విశ్వబ్రహ్మణ సంఘం అధ్వర్యంలో ఆదివారం పోచమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళలు అందంగా అలంకరించిన బోనాలతో గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో విశ్వబ్రహ్మణ సంఘం సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి కమలం గుర్తుకు ఓటు వేయండి


ప్రచారం నిర్వహిస్తున్న బిజెపి నాయకులు

### బిజెపి నాయకులు

**పటాన్‌చెరు, మార్చి 31,ప్రభాతవార్త:** మరోసారి బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని జిన్నారం మండల బిజెపి నాయకులు కోరారు. జిన్నారం మండల పరిధిలోని అండూర్,సోలక్‌పల్లి గ్రామాలలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు కొత్త కాపు జగన్‌రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి పార్టీ తరుపున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం దేశంలోని నిరుపేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ దేశ గోప్పతనాన్ని ప్రపంచంలోనే అతి గొప్ప స్థాయికి తీసుకువెళ్లారని అన్నారు. ఈ అభివృద్ధి సంక్షేమ పథకాలు మరింత ముందుకు వెళ్లాలంటే వచ్చ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటేసి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావును భారి మెజార్టీతో గెలిపించారని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ అసెంబ్లీ కన్వీనర్ నర్సింగరావు, జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాపరెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు వి రాజిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు కృష్ణం రాజుగౌడ్, ప్రధాన కార్యదర్శులు రాజు, వెంకటేష్, శంకర్,సతిష్, ఎల్లేష్ యాదవ్,సీతారాజు యాదవ్,సిహెచ్ వెంకటేష్, సాయి లడ్డూ, నవీన్, నరేష్, అశోక్, వెంకటేష్, గంగు సత్యనారాయణ, కొండరాజు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈస్టర్ వేడుకలు

**నర్సాపూర్, మార్చి 31, ప్రభాతవార్త:** నర్సాపూర్ మండలం పెద్ద చింతం కుంట గ్రామంలోని లోగోస్ గాస్పెల్ మినిస్ట్రీస్‌చర్చిలో హనోక్ కృష్ణ,హెబ్సిబా రేణుకల ఆధ్వర్యంలో ఆదివారం ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరి నొకరు ఈ స్టర్ వేడుడుకల శుబాకాంక్షలు తెలియ జేసుకున్నారు.అనంతరం పెద్దచింతకుంట గ్రామానికి చెందిన 50 మంది నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా హనోక్ కృష్ణ,హెబ్సిబా రేణుక లు మాట్లాడుతూ ఏసుప్రభు మహిమ సర్వలోకమునుండి తిరిగి మూడు రోజులకు లేచారని వారు గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు ఏసు క్రీస్తు మార్గంలో నడవాలని వారు కోరారు. ప్రభువు దీవెనలు ప్రజల పై ఎల్లప్పుడు ఉంటాయని వారు తెలిపారు.ప్రతి సంవత్సరం ఈస్టర్ వేడుకలను ఎల్లప్పుడు ప్రజలు సుఖ సంతోషాలతో జరుపుకోవాలన్నారు.అనంతరం హనోక్ కృష్ణ,హెబ్సిబా

# ఎంపీగా అవకాశం ఇవ్వండి..అభివృద్ధి చేసి చూపిస్తా...

### బిఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామ్‌రెడ్డి

**రామాయంపేట మున్సిపాలిటీ, మార్చి 31, ప్రభాతవార్త :** రానున్న లోక్‌సభ ఎన్నికల్లో మెదక్ ఎంపీగా అవకాశం ఇచ్చి గెలిపిస్తే....అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ మెదక్ లోక్‌సభ నియోజకవర్గ అభ్యర్థి వెంకట్రామ్‌రెడ్డి అన్నారు. ఆదివారం రామాయంపేట మున్సిపాలిటీలోని మధురాగార్డెన్‌లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గతంలో జిల్లాలో కలెక్టర్‌గా విధులు నిర్వహించిన అనుభవం ఉందని, ఇక్కడి ప్రజల బాధలు తెలుసన్నారు. ప్రజాసేవలో అవకాశం ఇస్తే తానేంటో నిరూపిస్తానన్నారు. 100 కోట్లతో పీవీఆర్ ట్రుస్టు ఏర్పాటు చేసి మీకు అండగా ఉంటానని అన్నారు. కేసీఆర్ కృషి ఫలితంగానే రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ 100 రోజుల పాలనలో చేసిన అభివృద్ధి ఏమి లేదని ఆరోపించారు. కాంగ్రెస్, బిజెపిల నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని, బీఆర్ఎస్ పార్టీని దెబ్బతీయడానికి కావాలని కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.

## బిజెపి, కాంగ్రెస్ దొందు...దొందే...

### మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

రాష్ట్ర అభివృద్ధి విషయంలో కాంగ్రెస్, బిజెపి దొందు..దొందేనని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ వందరోజుల్లో అమలు చేస్తానని చెప్పిన పథకాలు ఏ ఒక్కటీ అమలు చేయకపోవడంతోపాటు పరిపాలన పక్కన పెట్టి వ్యక్తిగత దూషణలు, ఆరోపణలు చేయడమే పనిగా పెట్టుకుందన్నారు. బీఆర్ఎస్ పార్టీకి పోరాటాలు, అవరోధాలు, అడ్డంకులు అలవాటేనని, తాటాకు చప్పుళ్లకు భయపడే ప్రసక్తే లేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌అభ్యర్థి వెంకట్రామ్ రెడ్డిని భారీమెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. సమావేశంలో ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు దేవేందర్‌రెడ్డి, మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు బందారి మహేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు గజవాడ నాగరాజు, మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్, ఏఎంసీ మాజీ చైర్మన్ సరాఫ్ యాదగిరి, నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, ఎంపీపీ భిక్షపతి, మాజీ సర్పంచ్‌లు మైలారం శ్యాములు, సుభాష్ రాథోడ్, నర్సాగౌడ్, స్థానిక కౌన్సిలర్‌లు బొర్ర అనిల్‌కుమార్, కోఆప్షన్ సభ్యులు పాతూరి ప్రభావతి కిరన్, మర్కు దత్తుసాగర్, చింతల ఏసుపాల్, రాగి ఉమామహేశ్వర్, చింతల యాదగిరి, సరాఫ్ శ్యామ్, మల్యాల కిషన్, నర్సారెడ్డితో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వెంకట్రామ్‌రెడ్డి


తెల్లాపూర్ చెరువలో వ్యర్థాలను తొలగిస్తున్న విద్యార్థులు

## వ్యర్థాలను తొలగించిన మంథన్ విద్యార్థులు

**రామచంద్రాపురం, మార్చి 31, ప్రభాతవార్త:** మండలంలోని తెల్లాపూర్ చెరువులో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని మంథన్ పాఠశాల విద్యార్థులు తొలగించి చెరువును శుభ్రం చేశారు. ఐఎస్‌పీ చేంజ్‌మేకర్స్ ప్రాజెక్టులో భాగంగా మంథన్ స్కూల్ హైదరాబాద్ సీఓపీ (కమ్యూనిటీ ఔట్రీచ్ అండ్ అవేదర్‌నెస్ ప్రోగ్రామ్) క్లబ్ కార్యక్రమం నిర్వహణకు ముందుకు వచ్చింది. పర్యావరణ పరిరక్షణ నిర్వహణను ప్రోత్సాహించడం బాధ్యతగా వ్యవహరిస్తోంది, చెరువులు, పరిసరాల పరిశుభ్రత కోసం విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి పని చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుర్జీత్ సింగ్ మాట్లాడుతూ సహజ వనరుల ప్రాముఖ్యతపై విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. విద్యార్థులకు సహకారం అందించేందుకు జీహెచ్ఎంసీ కార్మికులను పంపారన్నారు. సమాజంలోని సమస్యల పరిష్కారానికి విద్యార్థులను ప్రోత్సాహిస్తున్నామని పేర్కొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన చంద్రశేఖర్‌రెడ్డి

**మనూర్, మార్చి 31, ప్రభాతవార్త:** మండలంలోని బోరంచ గ్రామంలో ఆదివారం జరిగిన నూతన వస్త్రాధారణ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. బోరంచ గ్రామానికి చెందిన చాప్టా మంజుల శేఖర్‌రెడ్డి కుమారుల నూతన వస్త్రాధారణ కార్యక్రమానికి చంద్రశేఖర్‌రెడ్డి హాజరై చిన్నారులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బోజిరెడ్డి, మాజీ సర్పంచ్ విఠల్‌రావు పాటిల్, నాయకులు రాజు, శ్రీకాంత్, సంగ్రామ్, శ్రీనివాస్‌రెడ్డి, ఎన్ఎస్‌యుఐ ఉపాధ్యక్షులు కరణ్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, అల్లాబక్, అశోక్‌రెడ్డి, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సొంతగూటికి చేరిన వార్డు మాజీ సభ్యుడు వెంకటేశ్


కండువా కప్పి కాంగ్రెస్ పార్టీకిలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెలేనరోహిత్

**రామాయంపేట మున్సిపాలిటీ, మార్చి 31, ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడుగా ఉన్న కంఠారెడ్డి తిరుపతిరెడ్డితో పాటు బీఆర్ఎస్‌లో చేరిన రామాయంపేట మాజీ వార్డు సభ్యుడు, సీనియర్ కాంగ్రెస్ నేత దోమకొండ వెంకటేశ్ తిరిగి ఆదివారం నాడు కాంగ్రెస్ కండువా కప్పుకొని సొంతగూటికి చేరారు. టీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాతరావు ఆధ్వర్యంలో, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ సమక్షంలో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. వెంకటేశ్‌కు ఎమ్మెల్యే రోహిత్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. తన గొంతులో ప్రాణం ఉన్నంతవరకు కాంగ్రెస్ పార్టీని వీడేదిలేదని, పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషి చేస్తానని వెంకటేశ్ అన్నారు. ఆయన వెంట లంబాడి ఐక్యవేదిక మెదక్ కోఆర్డినేటర్ సురేష్‌నాయక్, కోమటిపల్లికి చెందిన పరశురాములు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో దామర్‌చెర్వు మాజీ సర్పంచ్ పడాల శివప్రసాద్‌రావు, ఎస్సీ సెల్ నాయకుడు బైరాం కుమార్, భాస్కర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న సన్నిధికి తరలివచ్చిన భక్తజనం


పట్నాలు వేసి మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

**కొమురవెల్లి, మార్చి 31, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీకొమురవెల్లి మల్లికార్జునస్వామి అలయం 11వ ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. కొమురవెల్లికి చేరుకున్న భక్తులు స్వామి వారికి అభిషేకాలు, పట్నాలు, అర్చన, ప్రత్యేక పూజలు, ఒడి బియ్యం, కేశ ఖండన, గంగరేగు చెట్టు వద్ద ముడుపులు కట్టి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారి దర్శనానికి భారీగా భక్తులు తరలిరావడంతో అలయ ఈవో బాలాజీ, కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి, అర్చకులు, ఒగ్గు పూజారులు, సిబ్బంది భక్తులకు సేవలు అందించారు. కాగా రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లికి చెందిన గడ్డం దేవయ్య(భీవండి) అన్నప్రసాద వితరణకు రూ.50,116లు విరాళంగా అందజేశారు. అలాగే మద్దూరు జడ్పీటిసి గిరి కొండల్‌రెడ్డి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారికి వెండి బిందెను అందజేశారు.

## ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు


సాంస్కృతి ప్రదర్శనలు నిర్వహిస్తున్న విద్యార్థులు

**సిద్దిపేట అర్బన్, మార్చి 31, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని మెరీడియన్ పాఠశాలలో అదివారం పాఠశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నాటకాలు, వేషధారణలు, నృత్యాలు అకట్టుకున్నాయి. ఈ ఏడు పిల్లల ప్రగతికి సంబంధించి అకాడమిక్స్‌లో భాగంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెరిట్ బహుమతులను అలాగే క్రమ శిక్షణకు సంబంధించి మెమోంటోలను అందజేశారు. రకరకాల వేషధారణలతో నృత్యాలు చేసిన విద్యార్థులకు పాఠశాల డైరెక్టర్ల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో మెరీడియన్ పాఠశాల వ్యవస్థాపకులు, డైరెక్టర్లు, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ విద్యాలయ ఎంపిక పరీక్ష ఫలితాల విడుదల

**వర్గల్, మార్చి 31 (ప్రభాతవార్త):** జవహర్ నవోదయ విద్యాలయంలో 2024-25 సంవత్సరానికి గానూ 6వ తరగతి ప్రవేశానికి జరిగిన ఎంపిక పరీక్షల ఫలితాలు విడుదల అయ్యాయని విద్యాలయ ప్రిన్సిపాల్ డి.రాజేందర్ తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు సోమవారం నుండి జవహర్ నవోదయ విద్యాలయ వర్గల్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో అప్లికేషన్ డైన్‌లోడ్ చేసుకొని వాటిని పూర్తిచేసి విద్యాలయంకు సబ్మిట్ చేయాల్సివుంటుందని తెలిపారు. ఏప్రిల్ 8వ తేదీ నుండి 13వ తేదీ వరకు అడ్మిషన్‌ల ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు తాము ఫోన్ ద్వారా సమాచారం అందిస్తామని పేర్కొన్నారు.